810) లలిత

ప|| వేఱొకచోట లేడు వీడివో హరి | వీఱిడియై చేరువనే వీడివో హరి ||

చ|| మునుకొని వెదకితే ముక్కునూర్పుగాలికొన | వెనవెనక దిరిగీ వీడివో హరి |
పెనగి వెదకబోతే పెడచెవులమంత్రమై | వినవచ్చీ మాటలలో వీడివో హరి||

చ|| సోదించి వెదకితేను చూపులకొనలనే | వీథుల నెందు చూచినా వీడివో హరి |
ఆదిగొని వెదకితే నట్టనాలికకొన | వేదమై నిలిచినాడు వీడివో హరి ||

చ|| తెలిసి వెదకబోతే దేహపుటంతరాత్మయై | వెలుపలా లోపలాను వీడివో హరి |
చెలగి శ్రీవేంకటాద్రి చేకోని మమ్ము రక్షించ | వెలసె నిందరు జూడ వీడివో హరి ||